
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(5), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.11.83
www.ijmer.in

# "రాగ మాలిక" కథానికావిశ్లేషణ

**పి. నారాయణరావు,**
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు),
శ్రీకాకుళం.

**డా॥ దొడ్డి ప్రవీణ**
తెలుగు అధ్యాపకులు
ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
భీమునిపట్నం

**ఇతివృత్తం:**

రాగమాలిక కథ సమకాలీన రచయితల్లో ప్రసిద్ధిగాంచిన కాశీభట్ల వేణుగోపాల్ గారు రచించిన ఘోష కథా సంకలనం లోనిది. ఈ కథ ఒక స్త్రీ ఉత్థాన పతనాలను తెలియజేస్తుంది. ఒకటిన్నరేడుకే 'సరస్వతీ నమస్తుభ్యం'.. పలికిన చైతన్య వతి. అయిదు వసంతాలకే డెబ్భై రెండు మేళకర్తల్లో దాదాపు ముప్పయి రాగాలు అలవోకగా గుర్తించేయగల అమ్మాయి కథ ఇది.ఈమె తల్లివాగధీశ్వరి. పాపంటే ఆమెకు పంచప్రాణాలు. ఈ కథలో మల్లికా ప్రసూనం తాలూకా ఉత్థాన పతనాలు చెప్పబడ్డాయి

**సమీక్ష :**

ఎర్రని తామర మొగ్గలాంటి చేతులు. తండ్రి తింటున్న అన్నం కంచంలో పెడితే ఆక్రోశిస్తున్న తల్లిని తండ్రి నిదానించడం ఈ కథలో మనం చూస్తాం. ప్రతీ తండ్రీ పొందే ఆత్మానందం అది."దా.. యింద...తి...నూ...!" అని కంచంలోని అన్నం ఆ ఎర్రని వేళ్ళతో పెడుతూంటే ఏ తండ్రి కళ్ళలోనైనా ఉప్పొంగే కన్నీళ్ళుగానీ బయటకు కనిపించని ఆత్మానందం కానీ ఎవరూ గుర్తించలేరు. అది ప్రత్యక్షంగా అనుభవించిన వాడేచెప్పగలడు. ప్రతీ స్త్రీమూర్తిలో అంతర్గతంగా అది దాగి ఉంటుంది మరి! స్త్రీలు ప్రేమమూర్తులు కాబోలు!!

ఎనిమిదో ఏట ముల్ల చాప మీద నానమ్మని పడుకోబెడుతున్నారని నాన్నా! నాన్న! నానమ్మని ముళ్ళచాప మీద పడుకోబెట్టవద్దని దుఃఖిస్తున్న కూతురిని చూసి చావుకి నిద్రకూ తేడా తెలీని తన కూతురి అమాయకత్వపచూపులకు నానమ్మ చచ్చిపోయిందే అని చెప్పడానికి తండ్రి పడ్డ మనోవేదన అంతాయింతాకాదు.

ఈ కథలో ఆ ముద్దరాలు పేరు మల్లికా ప్రసూనం. తల్లి తండ్రి దగ్గరే సంగీత శిక్షణ నేర్చుకుంది. పిట్ట కొంచెం కూత ఘనం అనేనానుడి. ఈ అమ్మాయి విషయంలో మనకు నిజమనిపిస్తుంది. చిన్న వయసులోనే పెద్ద మనసుకు ఉన్న ఆలోచనలు మనం మల్లికా ప్రసూనంలో చూస్తాం. మల్లికా గొంతు వమూగబోయిన సందర్భం మనలో చాలా మందికి ఎదురౌతున్న విషయమే! పదహారేళ్లకే మల్లిక నీళ్లలో సాధన చేస్తుంటే తల్లి మనసు తల్లడిల్లడం మనం చూస్తాం.

ఈ నీటిలో సాధన స్వరంలో స్పష్టత కోసం కాబోలు. ఎప్పుడో 1983 ఆ ప్రాంతంలో వచ్చిన శంకరాభరణం సినిమాలో శంకర శాస్త్రిగారు నిండా పదేళ్ళ నిండని పిల్లని శీతాకాలపు చల్లని నీటి ప్రవాహంలో దించి స్వర సాధన చేయిస్తూ ఉంటారు. అదృష్టవంతురాలు మల్లిక చిన్నతనంలోనే తండ్రే గురువై విద్యా బుద్ధులు నేర్పించడం అంతకు మించిన అదృష్టం యింకేముంటుంది అసలీ రోజుల్లో మంచి గురువు విద్యార్థికి దొరకడం గగన కుసుమమే. మల్లిక బి.ఎస్సీ మైక్రో బయాలజీలో చేరుతుంది. తండ్రి ఆమెను హాస్టల్లోవదిలిపెడతాడు. ఇప్పటి కాలంలో హాస్టల్లో విడిచిపెట్టిన తర్వాత హోమ్ సిక్ లీవ్స్ కూడా మేనేజ్మెంట్వారు మంజూరు చేస్తున్నారు. ఇంటి మీద బెంగతో చదువు మానేస్తారేమోనని... అటువంటిది మల్లికను హాస్టల్లో విడిచి తండ్రి వెళ్తూ వెనుదిరిగి చూస్తే ఆమె కళ్ల నిండా ఆత్మ విశ్వాసం కనిపిస్తుంది. ఆయనకు..." అమ్మని బెంగ పెట్టుకోకంచెప్పు... నువ్వే సముదాయించు నాన్న... తట్టుకోలేదు అమ్మ... పాపం జాగ్రత్త నాన్న!" అని మల్లిక చెబుతూంటే ఆమె అక్కడ బిడ్డగా కనిపించదు. తల్లి తండ్రికి ఆమె తల్లైనట్లుగా కనిపిస్తుంది.

ఆమె గాత్రం విని తండ్రి దగ్గరకొచ్చి ఆమెతో సంగీత కచేరీ పెట్టించాలని కొంతమంది అంటే క్షమించండి... నేనింకా అభ్యాస దశలోనే ఉన్నాను... నాన్నగారి ముందే గొంతు విప్పలేను... అపరిపక్వ గానాన్ని జనాలకి వినిపించలేను' అని వినమ్రంగా చెబుతుంది. తల్లి ఆసుపత్రిలో మరణించే ము

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.11.83
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:11(5), November: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November 2023
Publication Date:30th November 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

ందు తండ్రిని కుమార్తెకు అప్పగిస్తూ తండ్రి పట్ల ఎలా మెలగాలి అని వాళ్లమ్మ జాగ్రత్త చెప్పి అనంత వాయువుల్లో కలిసిపోతే తండ్రి చేయి పట్టుకొని తల్లి తలనిమురుతూ ఆమె మేఘ మల్హర్ రాగం ఆలపిస్తుంటే ఎవరికైనా ఆమె ప్రవర్తనలో గొప్పతనం తెలియకుండా ఉండదు.

రెండు పార్శ్వముల జీవితం బాగున్నవారు బహుఅరుదుగాకనిపిస్తుంటారు. తల్లిదండ్రుల దగ్గర అల్లారు ముద్దుగా పెరిగిన మల్లిక వైవాహిక జీవితం అంత బాగుగా ఉండదు. భర్త ఆమెను కనీసం నోరు కూడా విప్పనివ్వడు. భర్త పచ్చి తాగుబోతు. నోరు తెరిస్తే బూతులు తిడుతూ ఉంటాడు. ఆ దుఃఖాన్ని దిగమింగుకొని అంతా భరిస్తూ ఉంటుంది. మల్లిక స్థితి ప్రజ్జ్వరాలివలే..! మల్లిక భర్త వృత్తి రీత్యా వైద్యుడు... ప్రముఖ సర్జన్... ఎప్పార్సీయస్ ... బిడ్డ కాపురం ఎలా ఉందో అని చూడటానికి వచ్చిన తండ్రి గుండెలో రాయి పడినట్టవుతుంది. "యేవిటీ వాగుతున్నావ్.... అయిసే ఫక్... ఎగైన్ ఫక్ యువర్ యాన్పోల్యూజిక్.. ఇంట్లోయింకోసారిగొంతెత్తిపాడావంటేనీనోట్లో విస్కీ పోసి కడుగుతా లం...!" ఇటువంటి స్థితి ఏ ఆడపిల్ల తండ్రీ భరించలేడు. అల్లారుమద్దుగా పెరిగిన అమ్మడు జీవితం చూసి తండ్రి మనసు ముక్కలవుతుంది.

ప్రస్తుత తరుణంలో ఆడపిల్లను వేరే వాళ్ళ యింటికి ఇచ్చిన తర్వాత ఏ రాత్రి ఏఫోను వస్తుందో అని ప్రతీ తండ్రి గుండెల నిండా భయంతో ఏడుకుంటాడు. సర్వస్వం పిల్లకు దారబోస్తారు. తల్లిదండ్రులు కానీ మల్లికకు వచ్చే పరిస్థితిని ఏ తండ్రీ జీర్ణించుకోలేడు. ఎంత జరిగినా ఆమె ముఖంలో చైతన్య జ్యోతి ఆరలేదు. ఆమెలో ఆత్మవిశ్వాసం కొంచెం కూడా తరిగిపోలేదు. తనకు మరో వివాహం అవసరమౌతుందన్నవిషయం ధైర్యంగా ఆమె బయట పెడుతుంది. ఆయన పేరు చక్రవర్తి. మల్లిక మనసెరిగిన వాడు. తండ్రి దగ్గరే సంగీత పాఠాలు నేర్చుకున్న వాడు. చక్రవర్తి మీతో మాట్లాడతాడం అని ఆమె గోడకు ఆనుకొని కూర్చుంటుంది. ఆ సమయంలో అఖండ జ్యోతి వెలుగులు ఆ పసిడి మొహం మీద పరచుకొని దేవుడి గది నిండా స్వర్ణ జ్యోత్స్న ను నింపుతున్నట్లుగా కనిపిస్తాయి.

నవీన సమాజంలో స్త్రీలు బాగా చదువుకుంటున్నారు. బాగా సంపాదిస్తున్నారు పురుషులకు పోటీగాఅన్ని విషయాలలో రాణిస్తున్నారు కూడా... కాబట్టి వారితో సహృదయ పూరిత వాతావరణం ప్రతీ పురుషుడుఏర్పరుచుకోవాలే తప్ప తూలనాడితే దు:ఖం తప్పదు. ప్రకృతిని ప్రేమించినట్లే స్త్రీని ప్రేమించే మనిషి సుఖపడక మానడు. ప్రకృతిని నాశనంచేసినట్టు స్త్రీని నాశనం చేస్తే మనిషి దుఃఖపడక మానడు. అందుకు యద్భావం తద్భవతో అన్నారు పెద్దలు. ప్రకృతిలో దాగి ఉన్న గుణమే స్త్రీలోనూ ఉంటుందని మనం మరిచిపోకూడదు. ఇమడలేని రెండు జీవితాలు మరో ప్రాణం ఊపిరిపోసుకోకముందే వీడడంఉత్తమం. లేదంటే ఆప్రభావం తరువాత తరాన్ని నాశనం చేయకమానవు.

**ఉపయుక్త గ్రంథ సూచి:**

1. కాశీభట్ల వేణుగోపాల్ కథలు - కాశీభట్ల వేణుగోపాల్
2. కథా శిల్పం- వల్లంపాటి వెంకటసుబ్బయ్య
3. కథానిక -స్వరూప స్వభావాలు- పోరంకి దక్షిణామూర్తి